




# పాఠం 2 అభివృద్ధి భావనలు

వర్క్ షీట్ - 1 ప్రశ్నలు - సమాధానాలు

దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

## ½ Mark Questions

1. క్రింది వాఖ్యాలను పరిశీలించండి.

   i. వేరు వేరు వ్యక్తులకు వేరువేరు అభివృద్ధి లక్ష్యాలు ఉండవచ్చు.

   ii. ఒకరికి అభివృద్ధి అభివృద్ధి అయినది మరొకరికి తప్పనిసరిగా అభివృద్ధి అవుతుంది.

   పై రెండు వాక్యాలలో ఏది సత్యం.

   ఎ. i మాత్రమే బి. ii మాత్రమే సి. i మరియు ii డి. ఏది కాదు.

2. కుడంకుళం అణు విద్యుత్ కేంద్రం తమిళనాడులోని ఏ జిల్లాలో కలదు?

3. భిన్నమైన దానిని గుర్తించండి.

   మెరుగైన కూలీ, భద్రత, స్వేచ్ఛ, ఇతరుల నుంచి గౌరవం పొందడం

4. విభిన్న వ్యక్తులకు అభివృద్ధి పట్ల విభిన్న భావనలు ఎందుకుంటాయి?

5. మొదట జతలోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

   అమెరికా : అత్యధిక మానవాభివృద్ధి :: భారతదేశం : ?

6. PDS ను విస్తరించండి.

7. 2012 సమాచారం ప్రకారం, క్రింది వానిలో మెరుగైన తలసరి ఆదాయం గల రాష్ట్రం?

   పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, బీహార్, అరుణాచల్ ప్రదేశ్

8. భిన్నమైన దానిని గుర్తించండి.

   అక్షరాస్యత శాతం, నికరు హాజరు శాతం, తలసరి ఆదాయం, శిశు మరణాలు

9. అబిద్ జాన్ పట్టణం ఏ దేశంలో కలదు?

10. మొదట జతలోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

    ధనిక దేశాలు : $ 12600 మరియు అంత కంటే ఎక్కువ :: మధ్య ఆదాయ దేశాలు : ?

11. ఆంధ్ర ప్రదేశ్- పంజాబ్- బీహార్- అరుణాచల్ ప్రదేశ్: అవి ఉన్న ప్రదేశం ఆధారంగా పడమర నుండి తూర్పుకు అమర్చి రాయండి.

12. ఎన్ని సంవత్సరాల క్రితం వ్యవసాయం ప్రారంభమైనది?

# పాఠం 2 అభివృద్ధి భావనలు

వర్క్ షీట్ - 1 ప్రశ్నలు - సమాధానాలు

దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

## 1 Mark Questions

13. ఆదాయం కాకుండా ఇతర లక్ష్యాలను రాయండి?
14. సగటు ఆదాయం అనగానేమి?
15. అక్షరాస్యత శాతం అనగానేమి?
16. UNDP ని విస్తరించండి.
17. శిశుమరణాల రేటు అనగానేమి?
18. ప్రజా సదుపాయాలు అనగానేమి?
19. ఆయుఃప్రమాణం అనగానేమి?
20. విద్య, ఆరోగ్య సూచికలను రాయండి.






# పాఠం 2 అభివృద్ధి భావనలు

**వర్క్ షీట్ -2** | **ప్రశ్నలు - సమాధానాలు**

**దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

## 2 Mark Questions

1. తలసరి ఆదాయం అనగానేమి? అభివృద్ధిని కొలవటంలో ఇది జాతీయాదాయం కంటే ఏ విధంగా మెరుగైనది?
2. అభివృద్ధిని కొలమానాలలో మెరుగైన కొలమాణం ఏది? అది ఏవిధంగా మెరుగైనది?
3. సగటున బడిలో గడిపిన కాలం, పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు మధ్య తేడాను రాయండి.
4. ప్రపంచ బ్యాంకు ప్రకారం దేశాల వర్గీకరణను రాయండి.
5. "వేరువేరు వ్యక్తులు వేరువేరు అభివృద్ధి లక్ష్యాలు ఉండవచ్చు". ఒక ఉదాహారణతో వివరించండి.
6. " ఒకరికి అభివృద్ధి అయినది మరొకరికి అభివృద్ధి కాకపోవచ్చు". ఒక ఉదాహారణతో వివరించండి.
7. మానవాభివృద్ధి అనగానేమి?
8. అభివృద్ధిని కొలవటానికి ప్రపంచ బ్యాంక్ ఉపయోగించే ప్రామాణికాలకూ ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం ఉపయోగించే వాటికీ తేడా ఏమిటి?

## 4 Mark Questions

9. ప్రతి సామాజిక అంశం వెనక ఒకటి కాక అనేక కారణాలు ఉంటాయి. ఇక్కడ కూడా అది వర్తిస్తుంది. మీ అభిప్రాయంలో హిమాచల్ ప్రదేశ్ లో ఏఏ అంశాలు పాఠశాల విద్యకు దోహదం చేశాయి?
10. హిమాచల్ ప్రదేశ్ లో తలసరి ఆదాయం తక్కువుగా ఉన్నప్పటికీ పంజాబ్ కంటే మానవ అభివృద్ధి సూచికలో ముందుండటం అన్న వాస్తవం నేపథ్యంలో ఆదాయం యొక్క ప్రాముఖ్యత గురించి ఎటువంటి నిర్ధారణలు చేయవచ్చు?






# పాఠం 2 అభివృద్ధి భావనలు


వర్క్ షీట్ -3 పట గుర్తింపు

దిగువ అంశాలను భారతదేశ పటంలో గుర్తించండి



## ముఖ్యమైన రాష్ట్రాలు

1. విద్యా విప్లవం సంభవించిన రాష్ట్రం
2. పంజాబ్
3. బీహార్
4. కుడంకుళం



## సరిహద్దు దేశాలు

5. మయన్మార్
6. బంగ్లాదేశ్
7. ఎవరెస్ట్ శిఖరం గల దేశం
8. పాకిస్థాన్
9. భారతదేశం కంటే మానవాభివృద్ధి లో మంచి స్థానంలో గల దేశం






# పాఠం 2 అభివృద్ధి భావనలు

**వర్క్ షీట్ - 4** **సమాచార నైపుణ్యాలు**

**1. దిగువ పట్టికను ఆధారంగా బార్ గ్రాఫ్ ను గీయండి?**

పట్టిక 3 : కొన్ని రాష్ట్రాల తలసరి ఆదాయం

| రాష్ట్రం | 2012 సం॥లో తలసరి ఆదాయం (రూ..లో) |
|---|---|
| పంజాబ్ | 78,000 |
| హిమాచల్‌ప్రదేశ్ | 74,000 |
| బీహార్ | 25,000 |

**2. దిగువ పట్టికను ఆధారంగా బార్ గ్రాఫ్ ను గీయండి?**

పట్టిక 4 : కొన్ని రాష్ట్రాలకు సంబంధించి కొన్ని తులనాత్మక గణాంకాలు

| రాష్ట్రం | శిశుమరణాలు వెయ్యికి (2006) | అక్షరాస్యత శాతం (2011) | నికర హాజరు శాతం (2006) |
|---|---|---|---|
| పంజాబ్ | 42 | 77 | 76 |
| హిమాచల్‌ప్రదేశ్ | 36 | 84 | 90 |
| బీహార్ | 62 | 64 | 56 |






# పాఠం 2 అభివృద్ధి భావనలు

**వర్క్ షీట్ -4** సమాచార నైపుణ్యాలు

## 3. దిగువ పట్టికను చదివి, క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

పట్టిక 4 : కొన్ని రాష్ట్రాలకు సంబంధించి కొన్ని తులనాత్మక గణాంకాలు

| రాష్ట్రం | శిశుమరణాలు వెయ్యికి (2006) | అక్షరాస్యత శాతం (2011) | నికర హాజరు శాతం (2006) |
|---|---|---|---|
| పంజాబ్ | 42 | 77 | 76 |
| హిమాచల్‌ప్రదేశ్ | 36 | 84 | 90 |
| బీహార్ | 62 | 64 | 56 |

పట్టిక 3 : కొన్ని రాష్ట్రాల తలసరి ఆదాయం

| రాష్ట్రం | 2012 సం॥లో తలసరి ఆదాయం (రూ..లో) |
|---|---|
| పంజాబ్ | 78,000 |
| హిమాచల్‌ప్రదేశ్ | 74,000 |
| బీహార్ | 25,000 |

ఎ. అత్యధిక అక్షరాస్యత రేటు గల రాష్ట్రం ఏది?

బి. శిశుమరణాల రేటు అనగానేమి?

సి. పై పట్టిక లోని సమాచారం ఆధారంగా ఆదాయానికి, మానవాభివృద్ధికి ఎటువంటి సంబంధాన్ని ఏర్పరచవచ్చు?

డి. మానవాభివృద్ధి అధికంగా గల రాష్ట్రం ఏది?

## 4. దిగువ పట్టికను చదివి, క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

పట్టిక 5 : 2013 లో భారతదేశం, దాని పొరుగు దేశాలకు సంబంధించిన కొన్ని వివరాలు

| దేశం | తలసరి ఆదాయం, డాలర్లలో | ఆయు: ప్రమాణం సంవత్సరాలలో | సగటున బడిలో గడిపిన సంవత్సరాలు | పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు | ప్రపంచ మానవ అభివృద్ధి సూచికలో స్థానం |
|---|---|---|---|---|---|
| శ్రీలంక | 5170 | 75.1 | 9.3 | 12.7 | 92 |
| భారతదేశం | 3285 | 65.8 | 4.4 | 10.7 | 136 |
| పాకిస్తాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 | 146 |
| మయన్మార్ | 1817 | 65.7 | 3.9 | 9.4 | 149 |
| బంగ్లాదేశ్ | 1785 | 69.2 | 4.8 | 8.1 | 146 |
| నేపాల్ | 1137 | 69.1 | 3.2 | 8.9 | 157 |

ఎ. భారతదేశం కంటే మానవాభివృద్ధిలో మెరుగైన స్థాయిలో గల దేశం ఏది?

బి. భారతదేశం కంటే తలసరి ఆదాయం తక్కువగా వున్నప్పటికి, ఆయుఃప్రమాణంలో మెరుగుగా గల దేశం ఏది?

సి. తలసరి ఆదాయం తక్కువగా వున్నప్పటికి, ఆయుఃప్రమాణం ఎక్కువగా వుండటానికి కారణం ఏమై వుండవచ్చు?

డి. మానవాభివృద్ధి సూచికలో ప్రధాన అంశాలు ఏవి?

www.digitalsocialteacher.in

# పాఠం 2 అభివృద్ధి భావనలు

వర్క్ షీట్ -4 సమాచార నైపుణ్యాలు

**5. దిగువ పట్టికపై రెండు వాక్యాలలో ఒక నివేదికను రాయండి.**

*పట్టిక 6: హిమాచల్ ప్రదేశ్‌లో ప్రగతి*

| | హిమాచల్ ప్రదేశ్ | | భారత దేశం | |
|---|---|---|---|---|
| | 1993 | 2006 | 1993 | 2006 |
| (6 సంవత్సరాలు మించిన) ఆడపిల్లల్లో 5 సం॥ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం | 39 | 60 | 28 | 40 |
| (6 సంవత్సరాలు మించిన) మగపిల్లల్లో 5 సం॥ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం | 57 | 75 | 51 | 57 |